తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం, 30 మే 2024 | పేజీ-12

## నిబంధనల మేరకే
# అనుమతి

**సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులకు అనుమతి**

**కొత్త మద్యం బ్రాండ్లపై ఎటువంటి దరఖాస్తులు రాలేదు**

**మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**



**హైదరాబాద్,మే29:** తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లపై రాజకీయ దుమారం రేగింది.. కొత్త మద్యం బ్రాండ్లకు రేవంత్ సర్కార్ అనుమతులు ఇచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు పలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. సోమ్ డిస్టిలరీస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం, కొత్త మద్యం బ్రాండ్లపై వస్తున్న విమర్శలపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతి

మిగతా 2లో..

## ఫోన్‌ట్యాపింగ్ ఆరోపణలకు
# చట్టబద్ధత లేదు

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే చర్య**

**బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్‌రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,మే29:** ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి డైవర్ట్ చేయడానికే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు లీకులిచ్చి ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. ఏ ఆధారాలు లేకుండానే ఈ విమర్శలు చేస్తున్నారని సీరియస్ అయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. ఫోన్‌ట్యాపింగ్ ఆరోపణలకు లీగల్ సెన్స్ లేదని నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. డైలీ సీరియల్‌లా లీకులిచ్చి ముద్దాయిల్ని చేయాలని చూస్తున్నారని అన్నారు. లీకులిచ్చి ఏదో సాధించినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎలాంటి విచారణ-నైనా ఎదుర్కోవడానికి సిద్ధమని స్పష్టం చేశారు. నిందితుల నేరాంగీకార ప్రకటనలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. విచారణను ప్రభావితం చేసేలా లీకులు ఇవ్వడం కూడా నేరమే అని అన్నారు. ఇందులో కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కుట్ర తప్ప మరేదీ లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదే అని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు సొంత పార్టీ నేతల ఫోన్లనే ట్యాప్ చేశారని ఆరోపణలు ఉన్నాయని గుర్తుచేశారు. తన ఫోన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాప్ చేసిందని చిరంజీవి అసెంబ్లీలో చెప్పారని తెలిపారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అన్నారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్‌ను తాము పట్టించుకోలేదని స్పష్టం చేశారు.



## పిల్లల అమ్మకాలపై
# దర్యాప్తు ముమ్మరం

### ఇతర రాష్ట్రాల్లో మూలాలపై కూపీ


### పిల్లలను వదిలి ఉండలేమంటూ బాధితులు రోదన

**హైదరాబాద్,మే29:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా యాక్టివిటీస్ ఇతరరాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు పోలీసుసు అనుమానిస్తున్నారు. ఆ దిశగా రాచకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంకా ఏ యే రాష్ట్రాల్లో ఈ ముఠా కార్యకలాపాలు చేపట్టిందో ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఓ బృందం ఢిల్లీ వెళ్లినట్టు తెలుస్తోంది. చైల్డ్ ట్రాఫిక్ కేసులో ఇప్పటి వరకు అరెస్టు చేసిన నిందితులు ఇచ్చిన సమాచారంతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ కేసులో కిరణ్, ప్రీతిదే కీలక పాత్రగా అనుమానిస్తున్నారు. వాళ్ల కోసం వేట మొదలు పెట్టారు. 50 మందికిపైగా చిన్నారులను విక్రయించినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వీరిలో 16 మందిని గుర్తించారు. ఇంకా మిగతా వారి ఆచూకీ కోసం

మిగతా 2లో..

## కేరళలోకి నైరుతి
# ఆగమనం..

### నాలుగైదు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరణ



**న్యూఢిల్లీమే29:** ఈశాన్య రాష్ట్రాల్లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించగా.. ఉత్తరాది రాష్ట్రాలను మండుటెండలు వణికిస్తున్నాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ చల్లటి వార్త చెప్పింది. మరికొద్దిగంటల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళను

మిగతా 2లో..

## ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు..

### వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,మే29:** ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కేసులో బుధవారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రజాభవన్‌లో బాంబు పెట్టామని.. మరికొద్దిసేపట్లో పేలబోతుందంటూ ఓ వ్యక్తి మంగళవారం పోలీసులకు ఫోన్ చేశాడు. దాంతో అప్రమత్తమైన పోలీసులు ప్రజాభవన్‌కు చేరుకొని అణువణువు గాలించారు. రెండుగంటలకుపైగా తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పద వస్తువులు ఏవీ దొరకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అకతాయి పనిగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి సదరు వ్యక్తి కోసం ఆరా తీశారు. ఈ క్రమంలో నిందితుడు శివరామకృష్ణను పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి

మిగతా 2లో..

## జూన్1న తెలంగాణ ఉద్యమ కవాతు

మెయిన్ పేజీ తరువాయి..

గ్రాడెన్ నుంచి ప్రారంభమై తెలంగాణ అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ కేసీఆర్ అమరులకు నివాళులు అర్పించిన తర్వాత అక్కడి నుంచి సచివాలయం ముందు ఉన్న తెలంగాణ అమరుల చిహ్నం వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో 1000 మంది కళాకారులతో పాటు తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైన అడ్వకేట్లు, డాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యమంలో పని చేసిన ఉద్యోగులు, మహిళలు అందరూ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటు ప్రజాపాలన అంటే పిల్లలాటగా ఉందా? అని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తానని అధికారం హస్తగతం చేసుకున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై అక్కసుతో ప్రజాభ్యుదయానికి సంబంధం లేకుండా ప్రభుత్వ గుర్తులను మార్చి, తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను తుడిచివేసే పనిలో పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర మార్పాలని అనుకోవడం రేవంత్ రెడ్డి అవివేకానికి, మూర్ఖత్వానికి, మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులను మార్చడం తుగ్లక్ చర్య అని దాసోజ్ శ్రవణ్ అన్నారు. ఒకవేళ రేపో మాపో భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే.. ఆ తర్వాత వచ్చే ముఖ్యమంత్రి కొత్త లోగో తీసుకురావాలా? అని ప్రశ్నించారు. ఒకవేళ మార్చాల్సిన అవసరమే ఉంటే.. ముందుగా ప్రజలను ఒప్పించి మెప్పించాలని తెలిపారు. అంతేకాని.. సీఎం తన వంది మాగధుల సొంత నిర్ణయం కాకూడదని సూచించారు. అన్ని వర్గాల ప్రజల నిర్ణయం కావాలని.. కనీసం అసెంబ్లీలోనైనా చర్చ జరగాలని అన్నారు. ఏది పడితే అది చేయడానికి ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి రాజు కాదు అని అని కేవలం ప్రధాన సేవకుడు మాత్రమే అని తెలిపారు. ఆ పదవి కూడా శాశ్వతం కాదని చెప్పారు.

## కేరళలోకి నైరుతి ఆగమనం..

మొదటిపేజీ తరువాయి..

తాకనున్నాయని వెల్లడించింది. అంచనా వేసిన సమయానికంటే ముందే నైరుతి వస్తుండటంతో ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేరళను నైరుతి తాకిన నాలుగైదు రోజుల్లోనే ఏపీ, తెలంగాణకు కూడా విస్తరిస్తాయని వాతావరణ నిపుణులు వెల్లడించారు. నైరుతి రాకతో అగ్నిగోళంలా మండుతున్న రాష్ట్రాలు చల్లబడనున్నాయి. నైరుతి రుతుపవన కాలంలో వర్షాలు దంచికొట్టనున్నాయని పేర్కొన్నారు. గతేడాది రుతుపవనాలు అంచనా వేసిన సమయానికంటే ఆలస్యంగా వచ్చాయని, ఇప్పుడు మాత్రం రుతుపవనాల వ్యాప్తికి వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పారు. కాగా.. ఉపరితల ద్రోణి, అల్పపీడనం ప్రభావంతో వారంరోజులుగా అక్కడక్కడా అడపాదడపా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇప్పుడు అంచనా వేసిన సమయానికి రుతుపవనాలు తీరాన్ని తాకి వర్షాలు పడితే.. వ్యవసాయ పనులను కూడా ప్రారంభించవచ్చని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.



## ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు..

మొదటిపేజీ తరువాయి..

డయల్ 100 కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసినట్లుగా గుర్తించారు. భార్యతో గొడవపడి మద్యం మత్తులో ఫోన్ చేసినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. శివరామకృష్ణ ముషీరాబాద్‌లో నివాసం ఉంటుండగా.. అతని స్వస్థలం గుంటూరు జిల్లాగా గుర్తించారు.



## ఎడ్లను అక్రమంగా తరలిస్తున్న ముఠా పట్టివేత

సూర్యాపేట,మే29: ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న నలుగురు తమిళనాడు వాసులను సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటిని తరలిస్తున్న కంటైనర్‌లో ఊపిరాడక 15 ఎద్దులు మృతి చెందినట్లు గుర్తించారు. సుమారు 26 ఎద్దులను తరలిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట నుంచి ఏపీ వైపు వెళ్తుండగా కంటైనర్ పోలీసులకు పట్టుబడింది. మృతిచెందిన ఎద్దులకు పశువైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

## పిల్లల అమ్మకాలపై దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పిల్లల్ని కొనుగోలు చేసిన తల్లిదండ్రులపై కేసులు పెట్టడం ఇక్క మరో ట్విస్టు. దీంతో ఆ ఫ్యామిలీలు బోరున విలపిస్తున్నాయి. తెలిసో తెలియకో పిల్లలు లేరని బెంగతోనో చిన్నారులను కొనుక్కున్నామని వాపోతున్నారు. ఇన్ని రోజులు పెంచుకున్న మమకారంతో వారిని విడిచి పెట్టలేక పోలీస్‌స్టేషన్ వద్దే కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఆ బిడ్డల్ని కనకపోయినా కడుపులో పెట్టుకొని అంతకంటే ఎక్కువగా పెంచుకున్నామని అంటున్నారు. ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న చిన్నారులను దూరం చేయొద్దని వేడుకుంటున్నారు. సంతానం లేక ఇబ్బంది పడుతున్న ఫ్యామిలీలు పిల్లల కోసం లక్షలు వెచ్చించారు. ఏదో రూపంలో ఇంట్లోకి పిల్లలు వస్తున్నారన్న ఆనందంతో తప్పులు చేస్తున్నారు. పిల్లల్ని ఇలా దత్తత తీసుకోవాలంటే దానికో నియామవళి ఉంది. అప్పుడే అధికారులు దాన్ని గుర్తిస్తారు. ఇలా ఎవరి వద్ద పడితే వాళ్ల వద్ద కొంటే సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. ఇలా పిల్లల్ని కొనుగోలు చేస్తున్న వారిలో చాలా మంది ఆర్థికంగా కూడా అంతంత మాత్రంగానే ఉన్నవాళ్లు ఉన్నారు. ఇలాంటి వాళ్లు కూడా అప్పులు చేసి డబ్బులు చెల్లించి పిల్లల్ని కొంటున్నారు. ఇలాంటి ముఠాల్లో ఆర్ఎంపీలు, ఆసుపత్రుల్లో పని చేసే సిబ్బంది పాత్ర ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కేసులో కూడా నిందితులుగా ఆరఎంపీలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. శోభారాణి అనే ఆర్ఎంపీ ఈ విక్రయాలు జరుపుతున్నట్టు గుర్తించి చెక్ పెట్టారు.

## వర్షాకాలానికి రైతులకు కావలసిన విత్తనాలు,ఎరువులు సిద్ధంగా ఉన్నాయి : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 29 :** వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. రైతులకు వర్షాకాలంలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని,650 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు.ఇప్పటివరకు 381.9 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశామన్నారు.91.8 క్వింటాళ్ల జీలుగా అందుబాటులో ఉన్నది అని,ఇంకా 268.1 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేస్తున్నమన్నారు.అదేవిధంగా రైతులకు కావాల్సిన పచ్చి రొట్ట ఎరువులు అందుబాటులో ఉంచామని రైతులెవ్వరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.పత్తి రైతులు బీటీ -2 హైబ్రిడ్ విత్తనాలు ఒకే విధంగా పనిచేస్తాయి.కావున ఒకే రకమైన కంపెనీ విత్తనాలు కాకుండా అందుబాటులో ఉన్న ఏ రకమైన కంపెనీ విత్తనాలైనా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయవద్దని,ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని,వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.విత్తనాల ఖాళీ ప్యాకెట్లను,బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.



## నాసిరకం పత్తి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు..

- అందుబాటులో రైతులకు అవసరమైన నాణ్యమైన పత్తి విత్తానాలు, ఎరువులు
- రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచన
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి టౌన్, మే 29(ప్రజా జ్యోతి):** నాసిరకం విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ నేడొక ప్రకటనలో తెలిపారు. నాసిరకం విత్తనాలు అనగా విత్తనాల ప్యాకెట్ పై లేబుల్ లేకుండా, ప్యాకింగ్ చేయని విత్తనాలను నాసిరకం విత్తనాలు అంటారని వాటిని ఎవరు అమ్మిన రైతులు కొనవద్దని ఎవరైనా అమ్మినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నాసిరకం విత్తనాలను అరికట్టడానికి ఇప్పటికే డీలర్ షాప్ లను తనిఖీ చేయడానికి స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని పత్తి రైతులకు10వేల నాణ్యమైన పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు. ఒకే బ్రాండ్ విత్తనాలు బాగుంటాయని అపోహ పడవద్దని ఏ కంపెనీ విత్తనాలు తీసుకున్న లేబుల్ ఉన్న కంపెనీ విత్తనాలు అన్ని బాగుంటాయని తెలిపారు. పచ్చరొట్ట పైరు విత్తనాలు 240 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు ఎరువులు ఉన్నాయని రైతుకు అనవసరంగా ఎక్కువ మోతాదులో కొని పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో ప్రస్తుతం 19వేల టన్నుల యూరియా, 1226 టన్నుల డి. ఏ.పి, 254 టన్నుల పొటాష్, 335 టన్నులు సుపర్ ఫాస్పేట్, 5697 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



## నిబంధనల మేరకే అనుమతి

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చినట్లు జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ దగ్గరకు ఎటువంటి దరఖాస్తులు రాలేదని ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే నాలుగేళ్ల కిందట కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ వివరించారు. ప్రొసీజర్ ప్రకారమే బెవరేజెస్ కార్పొరేషన్ నిర్ణయాలు తీసుకుంటుందనీ, కార్పొరేషన్ రోజువారీ కార్యకలాపాలు తన దృష్టికి రావని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు జూపల్లి వివరించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. నిర్ణయం తీసుకునే అధికారం బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఉందని.. దాని ప్రకారమే అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. డిమాండ్ %-% సప్లైని బట్టి కొత్త కంపెనీలకు బేవరేజెస్ కంపెనీ అనుమతులు ఇస్తుందని గుర్తించాలని సూచించారు. సోమ్ డిస్టిలరీస్ రెండు దశాబ్దాలుగా.. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సరఫరా చేస్తోందని.. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనూ కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ గుర్తు చేశారు. బేవరేజెస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2020-21 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2021-22లో 75 లిక్కర్, 8 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2022-23లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2023-24లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపెనీలకు గత ప్రభుత్వం అనుమతులిచ్చిందంటూ మంత్రి జూపల్లి తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక (కుకునూరు పల్లి) : ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి చనిపోయిన సంఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం మేదినిపూర్ గ్రామానికీ చెందిన కిష్టాపురం నరసయ్య (65) కుకునూరుపల్లి మీసేవ వద్దకు సైకిల్ పై వెళుతుండగా సిద్దిపేట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా మరణించడం జరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాజ్యోతి, సిద్దిపేట, కొండపాక, (కుకునూరుపల్లి) : ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్లను, బిల్ బుక్స్ ను సక్రమంగా మైంటెన్ చేయాలని ప్రతి ఒక్క షాప్ డీలరు నోటీస్ బోర్డు ఏర్పాటు



చేసుకోవాలని కొండపాక మండల ఏవో ప్రియదర్శిని అన్నారు. బుధవారం కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లి, బందారం, సిరిసినగండ్ల గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను శ్రీ టౌన్ ఎస్ఐ సూర్యనారాయణతో, కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఎస్సై శ్రీనివాస్ తో కలిసి వేరువేరుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని డీలర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా షాపుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి గూడ గ్రామంలో వెలుగని వీధి దీపాలు

### పట్టించుకోని అధికారులు

మొయినాబాద్ మే 29( ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో గత కొన్ని రోజులుగా



విద్యుత్ స్తంభాలకు వీధిదీపాలు వెలగడం లేదు. పట్టించుకోని గ్రామ సెక్రెటరీ.నాగిరెడ్డి గూడ గ్రామస్తులు బుధవారం ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా మా గ్రామంలో కొన్ని వార్డులలో వెలుగని వీధి దీపాలు. సర్పంచ్ వార్డ్ సభ్యుల పదవీకాలం ముగియడంతో. ప్రత్యేక అధికారుల పాలన రావడంతో గ్రామ సెక్రెటరీ సమస్య చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు బాధ వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాల సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు గ్రామ సెక్రెటరీ కోరారు.

## వనపర్తిలో పెండింగ్ లో ఉన్న రోడ్డు విస్తరణ పనులలో కదలిక

### - ఎమ్మెల్యే చొరవతో పనులు ప్రారంభం

**వనపర్తి టౌన్, మే 29(ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలో సుమారు ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగిందనే చెప్పవచ్చు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాలతో బుధవారం జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. గతంలో రోడ్ల విస్తరణలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడం, ఎలక్షన్ కోడ్ అమలులోకి రావడ్డం, ప్రభుత్వం మారడం ఇలా పలు కారణాల రీత్యా రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పట్టణ ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయాలు, ఇబ్బందులు కలిగాయి. ఈ సమస్యను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి బకాయి పడ్డ బిల్లులు కాంట్రాక్టర్లకు ఇప్పించేందుకు చొరవ తీసుకుని కృషి చేయడంతో కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లులు రిలీజ్ చేసిందనీ వారు తెలిపారు. దాదాపు సుమారు రూ 25 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు ఇప్పించడంతో ఈ మేరకు బుధవారం వనపర్తిలో పెండింగ్ ఉన్న చోట్ల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. త్వరలోనే పట్టణ ప్రజలకు



కలుగుతున్న అసౌకర్యాలు ఇబ్బందులు ఎమ్మెల్యే కృషితో తొలగనున్నాయనీ పలువురు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను బుధవారం వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పనులను పరిశీలించారు. వనపర్తి లో అసంపూర్తిగా ఉన్న రోడ్ల విస్తరణ పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారని వారు అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అందరూ మెచ్చేలా అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి కానున్నాయని ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలి

### వికారాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి మే 29(ప్రజా జ్యోతి): జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ బుధవారం వికారాబాద్ కేంద్రంలోని గాయత్రి నర్సింగ్ హోమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో నర్సింగ్ హోమ్ లో జరిగే ప్రసవాలు అన్ని కూడా సీజెరియన్ ప్రసవాలు జరిగినట్లుగా గుర్తించారు. పేషెంట్ కేసు షీట్స్ కూడా అసంపూర్తిగా నమోదు చేసినట్లు గుర్తించారు. ఆసుపత్రి యాజమాన్యానికి, సీజీరియన్ ప్రసవం చేయడానికి గల కారణాలు కేసు షీట్ లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలు అన్ని కూడా సీజేరియన్ ప్రసవాలు కావడానికి గల కారణాలు తెలుపాల్సిందిగా ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసు ఇచ్చారు. ముఖ్యంగా జిల్లా పరిధిలోని గైనకాజిస్టు అందరు కూడా ఖచ్చితంగా సాధారణ ప్రసవాలు జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, సీజేరియన్ ప్రసవాలను ప్రోత్సాహించకూడదన్నారు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే సీజేరియన్ ప్రసవాలు చేయాలని, పేషెంట్ కేసు షీట్ లో పూర్వ, ప్రస్తుత గర్భస్థ చరిత్ర, అలాగే ఆపరేషన్ థియేటర్ నోట్స్, చికిత్స, డిశ్చార్జ్ సమ్మరీ కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఇండికేషన్స్ ఉన్నప్పుడు మాత్రమే సీజేరియన్ ఆపరేషన్లు చేయాలన్నారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో డిఎం %డ%హెచ్ఓ డాక్టర్ పాల్వన్ కుమార్ తో పాటు



ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయి బాబా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణకు జరుగుతున్న కుట్రలను తిప్పి కొడతాం

- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- భూసేకరణ పేరిట రైతులను వేధిస్తే చూస్తూ ఊరుకోం
- జోన్ల పేరుతో గ్రామాల్లో భూములు లాక్కునే ప్రయత్నం
- రైతుల పక్షాన పోరాటానికి బిఆర్ఎస్ ముందుంటుంది
- రైతులతో సమావేశం నిర్వహించి రైతుల్ని సంఘటితం చేయాలని పిలుపు
- రైతులు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం

ఇబ్రహీంపట్నం, మే 29 (ప్రజాజ్యోతి): రిక్రియేషన్ పేరిట బలవంతంగా రైతుల నుండి భూసేకరణ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని రైతులను వేధిస్తే చూస్తూ ఊరుకునేది లేదని జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హెచ్ఎండిఏ ద్వారా ల్యాండ్ పూలింగ్ చేయతలపెట్టిన ఇబ్రహీంపట్నం, శేరిగూడ, ఉప్పరిగూడ, పోచారం, కప్ప పహాడ్, తుర్కగూడెం, చర్ల పటేల్ గూడ, కర్ణంగుడా గ్రామాలకు చెందిన రైతులు, రైతు నాయకులతో ఆయన పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. లేక్ డెవలప్మెంట్ జోన్, రిక్రియేషన్ జోన్ తదితర పేర్లతో 8 గ్రామాల్లో పచ్చటి పంట పొలాలను సేకరించుటకు జరుగుతున్న కుట్రలను తిప్పి కొడతామని అన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు రైతుల నుండి భూసేకరణ ప్రసక్తే ఉండదని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు దొడ్డిదారిలో రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేయడమేమిటని మండిపడ్డారు. హెచ్ఎండిఏ అధికారులు గ్రామాలకు వచ్చి లావుని పట్టా భూములకు ఎకరాకు 600 గజాలు, పట్టా భూములకు ఎకరాకు 1740 గజాలు చొప్పున ప్లాట్లు ఇస్తామని భూములు రాసి ఇవ్వమని వెంటపడుతున్నారని రైతులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమల కోసం, ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం భూ సేకరణ చేయాలి గాని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి పంట పొలాలను లాక్కోవడం ఏమిటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు అధికారులకు పొరపాటున కూడా అంగీకార పత్రాలు ఇచ్చి మోసపోవద్దని రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. గ్రామాల వారిగా రైతులతో సమావేశం నిర్వహించి రైతులను సంఘటితం చేయాలని నాయకులకు సూచించారు. గత ఎన్నికలకు ముందు లావుని పట్టా భూములను పట్టా భూములుగా మారుస్తామని చెప్పిన కాంగ్రెస్ పాలకులు కుర్చీ దక్కగానే మాటను మరిచిపోయారని ఎద్దేవా చేశారు. రైతుల పక్షాన పోరాటానికి ముందుంటామని త్వరలోనే కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళతామని చెప్పారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బూడిద రామిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఏనుగుల భరత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, మునిసిపల్ అధ్యక్షులు అలవాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
గురువారం, 30 మే 2024

## రోడ్లపై పారవేస్తే జరిమా నా తప్పదు : శ్రీనివాస్,ఎస్ ఎస్

మౌలాలి, మే 29, (ప్రజాజ్యోతి):
ఇంటిలోని చెత్తను,జీహెచ్ఎంసీ ఆటో రిక్షా కార్మికులకు మాత్రమే అందచేయాలని, అలా కాకుండా ఎవరైనారోడ్లపై పారవేస్తే జరిమా నా విధిస్తామని మౌలాలి డివిజన్ శానిటరీ సూపర్ వైజర్(ఎస్ ఎస్) శ్రీనివాస్ హెచ్చరించారు. బస్తీ ప్రణా ళిక కార్యక్రమంలో భాగం గా బుధవారం మౌలాలి డివిజన్




పరిధిలోని మహా త్మ గాంధీనగర్ లో 'పరిస రాల పరిశుభ్రత' పై అవ గాహన కార్యక్రమం నిర్వ హించారు. గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో నిర్వ హించిన ఈ కార్యక్రమం లో సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్ళి మహిళల నుదుట బొట్టు పెట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రతకు జీహెచ్ఎంసీ సిబ్బంది చేస్తున్న కృషికి స్థానిక ప్రజలు తమ వంతు సహ కారం అందించాలని కోరారు. రాబోయేది వర్షా కాలమని,ఈ సమయం లో అంటువ్యాధులు ప్రబ లే అవకాశం ఉ న్నందున,ప్రజలు తమ నివాసిత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.స్థానిక ప్రజలు తమ ఇంట్లోని తడి-పొడి చెత్త ను వేర్వేరు బుట్టల్లో నింపి జిహెచ్ఎంసి ఆటో కార్మికు నికి అందచేయాలని కోరా రు. చెత్తను తీసుకుని వెళ్ళే కార్మికునికి ప్రతి నెలా ఇంటికి వంద రూపా యలు ఇవ్వాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో సి ఓ పుష్ప, గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, అజయ్, శానిటరీ జవాన్ అంజ య్య, మనీషా, ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ పనులను నిలిపివేయాలి

### తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్, బాలాజీ సింగ్,కు రైతులు విన్నపం

**(తలకొండపల్లి మే29/ ప్రజా జ్యోతి)**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ పరిధిలో అక్రమ మైనింగ్ తవ్వకాలు జరపడం ద్వారా చుట్టుపక్కల వ్యవసాయ భూములలోని బోరు



బావులు కుంగిపోవడంతో పాటు తీవ్రంగా పరిసర ప్రాంతం పొల్యూషన్ తో రైతులు పండించే పంటలు కూడా సర్వనాశనమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీపునుంతల గ్రామ రైతులు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,ను కలిసి గ్రామంలో సర్వే నెంబర్ 22 లో 42 ఎకరాల భూమి ఉన్నదని అందులో 32 ఎకరాలకు గతంలో మైనింగ్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగింది.అట్టి కాలం పూర్తయిన శ్రీ మిక్స్ మైండ్స్ అండ్ మినరల్ కంపెనీ యజమాని బొద్ధం జంగారెడ్డి అక్రమ మైనింగ్ తవ్వకాలు చేపడుతున్నారని రైతులు విన్నవించారు.ఇకనైనా రైతుల సమస్యలను పరిగణలోకి తీసుకొని అక్రమంగా మైనింగ్ పనులను నిలిపివేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్,యాదిలాల్, రైతులు మొగిలి యాదమ్మ,చిప్ప రఘు,తుమ్మల యాదమ్మ,చిప్ప చంద్రమౌళి,నారంజీ, రమేష్, పరమేష్, బాబమ్మ,దశరథం, జంగయ్య, వెంకటాచారి,చెన్నారెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ

**మెదక్ ప్రజాజ్యోతి :** జూన్ 02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ





ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ,సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి లోబడి వేడుక నిర్వహించాలని తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడి 2024 దశాబ్ద సంవత్సరం కావడంతో జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ గావించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల పాలన ముగిసిన సందర్భంలో ప్రత్యేక అధికారుల ద్వారా పతాకావిష్కరణ ఉంటుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ అలంకరణ చేయాలని, అందరిని ఆహ్వానించాలని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరు కూడా ప్రవర్తించవద్దని సూచించారు.ఎమ్మెల్యేలు / జెడ్పి చైర్పర్సన్లు, చైర్పర్సన్ డీసీసీబీ మరియు డీసీఎంఎస్ , మున్సిపల్ చైర్పర్సన్ల కార్యాలయాల అధిపతులు వంటి ప్రముఖులందరూ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించవలసిందిగా వివరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలకు అవకాశం లేదన్నారు.అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు లేదన్నారు.సమీకృత కలెక్టర్ కార్యాలయం లో జూన్ 2 న ఉదయం 9 గంటలకు కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రులు అడ్మిషన్ల గురించి తిరుగుతున్న పట్టించుకోని కళాశాల సిబ్బంది

**జహీరాబాద్, మే 29( ప్రజా జ్యోతి న్యూస్ )** 2024.25 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరిట ఒక ప్రకటన జారీ చేసి వారం రోజులు దాటి విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సం రం ఉర్దూ, తెలుగు మీడియం ప్రవేశాల కొరకు కోహిర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వస్తున్న అక్కడ కళాశాల గేట్లు లాక్ వేసి ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రులు సాయంత్రం వరకు వేచి చూడటం నిరాశాజనకంగా ఇంటికి చేరడం పరిపాటైంది. ఘన మైన చరిత్ర కలిగిన కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది నిర్లక్ష్యంతో మెల్లిమెల్లిగా ప్రభను కోల్పోతుంది. ప్రయివేట్ కళాశాలలు పోటీపడి మరీ విద్యార్థులను అడ్మిషన్ల కోసం పోటీ పడి చేర్పిస్తుండగా ఇక్కడ స్వయంగా విద్యార్థులే ప్రవేశాల గురించి వస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పట్టించుకోకపోవడం ఏమిటని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇప్పటికే కొందరు తెలుగు మీడియం విద్యార్థులు ప్రయి-వేట్ కళాశాలల్లో ప్రవేశాలు పొందగా, ఉర్దూ మీడియం విద్యార్థులు జహీరాబాద్ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కోహిర్ ఎంపిటిసి 2 ప్రతినిది అబ్దుల్ హన్నాన్ జావిద్ మాట్లాడుతూ గత పది రోజుల క్రితం కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు తీసుకుంటున్నట్టు ప్రిన్సిపాల్ పేరు మీద సామాజిక మాధ్యమాల్లో పంప్లేట్లు షేర్ చేశారని, ఇప్పటి వరకు ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదని, ఇప్పటికైనా కళాశాల ప్రిన్సిపాల్,



కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం విడి కోహిర్ మండల కేంద్రంతో పాటు మండల పరిసరాల విద్యార్థులు కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించే విదంగా చొరవ చూపాలని, ఇప్పటికే గత పది రోజులుగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం రోజు కళాశాలకు తిరుగుతున్న కళాశాల మూసివేసి ఉండటంతో నిరాశగా వెను తిరుగుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది స్పందించి అడ్మిషన్లు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## చాకరిమెట్ల ఆంజనేయ స్వామిని దర్శించుకున్న నీలం మధు

### వైభవంగా లక్ష తమలార్చన.. రామ నామంతో మారుమ్రోగిన చాకరిమెట్ల

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి



ఆశీస్సులతో ఆలయాలన్నీ పునర్వైభవం సంతరించుకుంటున్నాయని మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు స్పష్టం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి వారిని బుధవారం నాడు మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఇంచార్జ్ ఆవుల రాజీరెడ్డి లతో కలిసి దర్శించుకున్నారు. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో వారి ఆదేశానుసారం ఆలయంలో నిర్వహించిన మహారుద్రం, సహస్ర శ్రీ సూక్తం, సహస్ర మన్యు



సూక్తం,పురుష సూక్తం, లక్ష తమలార్చన, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ప్రత్యేక పూజలలో నీలం మధు పాల్గొని స్వామి వారి సేవలో తరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మెదక్



పార్లమెంటు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కమల పుల్ సింగ్,మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ,సుదర్శన్ గౌడ్,మాజీ ఎంపీపీ లాలిత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దంపతుల వార్షికోత్సవ ఘనంగా వేడుకలు...

**కూకట్ పల్లి, మే 29 (ప్రజా జ్యోతి)**
శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, శ్యామల దేవి 39వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని



పాపిరెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ నుండి పెద్ద సంఖ్యలో బయలుదేరి మాజీ కార్పొరేటర్ రంగారావు, గొట్టుముక్కల భాస్కర్ రావు,సంజీవ రెడ్డి, లక్ష్మీనారాయణ మరియు ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ దంపతులకు శ్రీధర్ రెడ్డి పెళ్లి రోజు శుభకాంక్షలు తెలిపారు. అనంతరం అరికపూడి గాంధీ పుణ్య దంపతుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమలో సీనియర్ నాయకులు మాయ రాజయ్య, ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, బాలనర్సయ్య, డాకురి అక్కిరెడ్డి, రొండ్ల మహేందర్ రెడ్డి, శ్రీ కాంత్, వీరన్న, రవీందర్ రెడ్డి, సాయి బాబా మరియు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ..

### ఒకరు మృతి, మరొకరికి త్రీవ గాయాలు

**(తలకొండపల్లి మే29/ప్రజా జ్యోతి)**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం



ఆమనగల్ నుండి షాద్నగర్ ప్రధాన రహదారిపై సాయంత్రం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి ఫంక్షన్ వాల్ సమీపంలో రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో కర్కాస్ తండకు చెందిన సబావత్ కృష్ణ నాయక్ అనే గిరిజన రైతు అక్కడక్కడ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఎదురుగా బైక్ పై వచ్చిన మహారాష్ట్రకు చెందిన ఇద్దరు యువకులు గాను రంజిత్ చౌహాన్ అనే యువకునికి త్రివ గాయాలై కాలు పేర్కొన్నారు,మరో వ్యక్తి ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ నుండి పరారయ్యారని తెలిపారు మృతుడు కృష్ణకు భార్య మనీ ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు తెలిపారు

ప్రమాదం జరిగిన సమయంలో రహదారిపై నుండి వస్తున్న నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి హైదరాబాద్ కు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో వెంటనే ఆసుపత్రికి తరలించడానికి ఏర్పాటు చేశారు మల్ల రవి వారితో పాటు స్థానిక పిసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అప్పు తీర్చలేక సెల్ఫీతో ఆత్మహత్య

మేడ్చల్,మే29: తీసుకున్న అప్పు చెల్లించలేక ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జీనోంవ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన రుద్రబోయిన మహేందర్(35) అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద 2023లో రూ.6 లక్షల అప్పు తీసుకున్నారు. అందులో ఆ వ్యక్తికి రూ.4.70 లక్షలు తిరిగి చెల్లించారు. మిగిలిన డబ్బులు చెల్లించాలని అప్పిచ్చిన వ్యక్తి ఒత్తిడి చేయటంతో బాధితుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తన బాధను ఫోన్ లో సెల్ఫీ వీడియో తీసి పాత ఇనుప సామాను దుకాణంలో దూలానికి నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు: పేట ఎస్సై శంకర్

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:**
వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నకిలీ విత్తనాల విక్రయదారుల ముఠా చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఇప్పటికే



కోట్ల రూపాయల విలువైన నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద శంకరంపేట మండలంలో పోలీసులు, వ్యవసాయ అధికారులు అప్రమత్తం అయ్యారు.

ఎస్సై శంకర్ మండల కేంద్రంలోని ఎరువులు, ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. షాపుల్లో రసీదు పుస్తకాలు, నిల్వలు, బిల్లులను పరిశీలించారు. దేశానికి అన్నం పెట్టే రైతును మోసం చేయవద్దని వ్యాపారులను కోరారు. అన్నదాతలకు పోలీసులు అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. మండలంలో ఎవరైన నకిలీ విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్స్ రద్దు చేసి షాప్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. మండలంలో నిత్యం అందుబాటులో ఉంటామని, ఎవరిమీదనైన అనుమానం వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శంకర్ మండల ప్రజలను కోరారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. వితన్న ప్యాకెట్ పంట కాలం అయిపోయింతవర కి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అత్యంత భక్తి శ్రద్ధలతో మహారుద్ర యాగం

**ముఖ్య అతిథిగా హాజరైన మైనంపల్లి హనుమంతరావు**
**డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**
**నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**
**నీలం మధు ముదిరాజ్**
**మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి:** లోక కళ్యాణార్థం శ్రీ శ్రీ శ్రీ జగద్గురు రంగంపేట పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వీయ పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో మహా రుద్రయాగం జరిగింది,శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారు ప్రాంతం అభయ అరణ్యంలో స్వయంభుగా వెలిసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం నాడు ఆలయం ఫౌండర్ చైర్మన్ శ్రీ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి శ్రీ





పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం అత్యంత వైభవంగా మహా రుద్రయాగం,లక్ష తమల అర్చన, సహస్ర శ్రీ సూక్తము, సహస్ర మన్య సూక్తము, పురుష సూక్తం,శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతము నిర్వహించారు, అత్యంత భక్తజన సందోహంలో ఈ కార్యక్రమాలు పనులు విందుగా సాగాయి,ఈ వేడుక కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మైనంపల్లి హనుమంతరావు,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,నీలం మధు ముదిరాజ్,మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి,మహా రుద్రయాగములు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, శివంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్,గంగాధర్,తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దొంగతనం.. కేసు నమోదు

**(తలకొండపల్లి మే29/ ప్రజా జ్యోతి)**
తలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీకాంత్ వివరాల ప్రకారం. వెల్జల్ గ్రామానికి చెందిన తాళోజు రాఘవేందర్ గ్రామంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ మినీ బ్యాంక్ ఎస్బిఐ ను నడుపుతున్నాడు.రాఘవేందర్ మంత్రాలయం వెళ్ళవలసి ఉన్నందునఅతని దగ్గర ఉన్న అక్షరాల 5,20,000 ఒక బ్యాగులో ఉంచి వాటిను వాళ్ళ అమ్మ నారాయణమ్మకి ఇచ్చి బీరువాలో ఉంచమని చెప్పి తేదీ 26 -5 -2024 నాడు మంత్రాలయం వెళ్ళినాడు.తిరిగి తేదీ 28-05-2024 నాడు మంత్రాలయం నుంచి ఇంటికి వచ్చాడు.రాఘవేందర్ అమ్మ నాన్న తమ్ముడు వాళ్ళు కలిసి శ్రీశైలం వెళ్ళినారు. వాళ్లు శ్రీశైలం నుంచి తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వాళ్ళ అమ్మను డబ్బులు అవసరం ఉంది అడగగా బీరువాలోబ్యాగు ఉంది కదా తీసుకో అని



చెప్పగావెళ్లి బ్యాగును తెరవగా బ్యాగులో డబ్బులు లేవు మరియు బీరువా లాకర్ లో ఉంచిన రెండు తులాల నర బంగారం నెక్లెస్ కూడా కనిపించలేదు.ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగనుంచినట్లు ఈరోజు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపాడు.

## రైతులు విత్తనాల కొనుగోలు పై జాగ్రత్త పడాలి

### -వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్

**కొడిపల్లి ప్రజా జ్యోతి మే29**
విత్తనాలు కొనుగోలు పై జాగ్రత్త ఉండాలని మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ బుధవారం మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి, జాజితాండ , వెల్మకన్య, దేవులపల్లి





కొచ్చర్ తాండ కుకుట్లపల్లి గ్రామాలలో రైతులు, ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి విత్తనాల కొనుగోలు చేసే సమయంలో తీసులోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాల కొని మోసపోకుండా ఉండేందుకు లైసెన్స్ పొందిన డీలర్స్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనాలని, అలాగే కొనుగోలు చేసే క్రమములో రసీదు కచ్చితంగా తీసుకొని పంట కోసే దాకా రసీదును భద్రపరుచుకోవాలని, లూజుగా ఉన్న సంచులను తీసుకోకూడదని రైతులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్ గౌడ్ దివ్యశ్రీ గౌతమి ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ పనులు పూర్తి చేయండి

### మెదక్ ఎస్ఈ జానకి రాములు

**పాపన్నపేట,మే 29(ప్రజాజ్యోతి):**
మండల పరిధిలో మే 23 వ తేదీ నుండి వచ్చిన ఈదురు గాలుల వల్ల జరిగిన విద్యుత్ నష్టాన్ని మెదక్ ఎస్ఈ జానకి రాములు పాపన్నపేట మండలంలో బుధవారం



క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుకున్నారు.అనంతరం విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.భారీ గాలుల వల్ల సుమారు 300 స్థంబాలు విరిగిపడ్డాయని, దీనిలో 100 స్థంబాలు మరమ్మత్తులు చేపట్టారని,విద్యుత్తు సరఫరా పునరుద్దారించారని తెలిసింది.కాగా..మిగతా పనులను పూర్తి చేయలని అధికారులను ఆయన ఆదేశించారు.దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించలని అన్నారు.ఇందులో భాగంగా డిఈ కృష్ణారావు,డిఈటి రాంబాబు,ఎడిఈ మోహన్ బాబు,ఏడిఈ అనంద్ రావు,పాపన్నపేట ఏఈ నర్సింలు,సిబ్బంది ఉన్నారు.

